# 7

# మానవుని గురించి క్రైస్తవులు ఏమని నమ్ముతారు

"నీ చేతిపనియైన నీ ఆకాశములను, నీవు కలుగజేసిన చంద్రనక్షత్రములను, నేను చూడగా నీవు మనుష్యుని జ్ఞాపకము చేసికొనుటకు వాడేపాటివాడు; నీవు నరపుత్రుని దర్శించుటకు వాడేపాటివాడు?" (కీర్తనలు 8:3, 4).

ప్రతివ్యక్తి ముందుగా తనను గురించిన సత్యాన్ని తాను గ్రహించవలెను. మానవుడెవరు?[1] మనుష్యుడెవరు అసలు అతడు ఎలా ఉనికిలోకివచ్చాడు? అతని గమ్యం ఏమిటి? చరిత్ర ఆరంభంనుండి కూడ తత్వవేత్తలు ఈ ప్రశ్నలు అడుగుచున్నారు, మనషి యొక్క కార్యకాలాపాల ద్వారా అతని గమ్యం ద్వారా అతని యొక్క ముగింపు మనుగడ ఏమిటో అర్థమవుతుంది.

క్రైస్తవులు మనిషి గురించి ఏమని నమ్ముచున్నారు? కొన్ని నిర్వచానాలకు అతీతంగా యున్నాడు. మానవుడు ఆ రోజుల్లో ఒక సమూహిక గీతం (పాత పల్లవి) దాన్ని "పదహారు టన్నులు" అంటారు, అందులో యిలా ఉంది, "మనిషి ఈ మట్టినుండి చేయబడినాడని కొందరంటారు పాపం ఆ మనుష్యుడు రక్తమాంసాలతోను ఎముకలు చర్మముతో చేయబడినాడు." అంతేనా అతని మనస్సు మేదస్సును బట్టి చూస్తే యింకేదో శ్రేష్ఠత కనబడుతుంది చిన్న పిల్లల బళ్ళో నేర్పించే చిరుచిరు పద్యాల (రైమ్స్)లో ఒకటిలావుంది.

చిన్ని చిన్ని బాలురు దేనితో చేయబడ్డారు?
చిన్ని చిన్ని బాలురు దేనితో చేయబడ్డారు?
    కప్పలు మళ్ళా నత్తలు
    బుడిబుడి కుక్కపిల్లలు వాటి తోకలు తోకలు
అదే వాటితో చిన్ని చిన్ని బాలులు చేయబడ్డారు.

చిన్ని చిన్ని పాపలు దేనితో చేయబడ్డారు?
చిన్ని చిన్ని పాపలు దేనితో చేయబడ్డారు?
    చెక్కెరతో స్వీట్‌తో
    మసాలాదినుసులతో
ఆహా అదంతా సౌందర్యవంతముగావుందా
ఓ ఆవే వాటితోనే చిన్ని చిన్ని పాదలు చేయబడ్డాయి.[2]

ఈ చిరుచిరు గీతాన్ని పురస్కరించుకొని రిడర్స్ డైజస్టు ఈ విధంగా వ్యాఖ్యానించింది, ఔను చిన్ని చిన్ని పాపలు నాలుగు ఔన్సుల చెక్కెరతో చేయబడినారు. దానికితోడు వారి దేహం ఈ క్రింద పదార్థాలు కల్గియున్నది:

- 5 స్విమ్మింగ్ పూల్స్‌ని కలుషితం చేసేంత క్లోరిన్;

- 85 పౌండ్ల ఆక్సిజన్;
- 2 ఔన్సుల ఉప్పు;
- 50 గ్లాసుల నీరు;
- 3 పౌండ్ల కాల్షియం;
- 24 పౌండ్ల కార్బన్;
- 20,000 అగ్గిపుల్లలు చేయడానికి సరిపడే ఫాస్పరస్
- 10 సబ్బు బిళ్ళలు చేయడానికి సరిపడే క్రొవ్వులు;
- ఆరు అంగుళాల మేకు చేయడానికి సరిపడే ఇనుము;
- ఒక కుక్క పిల్లలో వున్న సల్ఫరు;
- పేలుడు పదార్థం తయారులోనికి కావలసినంత గ్లిజరిన్;
- కాని మసాలాదినుసులేవి లేవు![3]

ఏమంటే, ఈ పాపలు, బాలులు యింతకంటే ఎక్కువే సుమా!

1960 సంవత్సరంలో లాస్ ఆంజలీస్‌లోవున్న ఇద్దరు శారీరశాస్త్ర క్రైస్తవేత్తలు ఒక ప్రయోగాన్ని చేపట్టినారు. అదేమంటే, రోజు రోజుకు బరువు తగ్గేవ్యక్తితో అంచెలంచెలుగా ఏలాంటి మార్పులు జరుగుతాయే వాటిని అంకేల్లో లెక్క కట్టడం. ఈ విషయంలో వారి విశ్లేషణ మనిషి గురించి “మానవుడు రకరకాల ద్రవాలతో నిండిన చిన్న చిన్న బుడగలన్ని సమ్మితమైన ఒక పెద్దగాలి బుడగలాగ”[4] అని మాత్రమే, కాదు మనిషి అంతకంటే ఎంతో ఎక్కువ సుమా!

*బైబిలు ఏమి చెబుతుందో క్రైస్తవులు బాగా నమ్ముతారు, అదేమంటే మానవుడు (మనిషి) దేవుని సారూప్యంలో చేయబడినాడు మరియు ఆత్మ కలిగి నిత్యంగా జీవించేవాడు* అని. సరే ఈ నిర్వచనం మీద మనం యింకా ముందుకు లోతుగా ఆలోచిద్దాం.

## మనిషి సృజింపబడినవాడు

### దేవుడు

బైబిలు యిలా చెబుతోంది,

> దేవుడు – మన స్వరూపమందు మన పోలికె చొప్పున నరులను చేయుదము వారు సముద్రపు చేపలను ఆకాశ పక్షులను పశువులను సమస్త భూమిని భూమి మీద ప్రాకు ప్రతి జంతువును ఏలుదురుగాకనియు పలికెను. దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను; స్త్రీనిగాను పురుషునిగాను వారిని సృజించెను (ఆదికాండము 1:26, 27).

మనిషి వాడికివాడే ఉనికిలోకి రాలేదు, వాడు సృజింపబడినవాడు. జీవ పరిణామ సిద్ధాంత కర్తలు మనిషి అనేవాడు ఒక కోతి లేక చింపాంజి అని మాత్రమే నమ్ముతారు.[5] మనిషి అలాంటి జంతువైతే మరి ఆ రెండింటి మధ్య గల తారతమ్యాల గురించి మన జవాబేంటి? బెర్నాడ్ ర్యామ్ పండితుడు జీవపరిణామ సిద్ధాంతం వివరించలేని నాలుగు అనుభవాల గురించి వివరిస్తున్నాడు. అవి మనిషి యొక్క శ్రేష్ఠత, ప్రత్యేకతను వివరిస్తున్నాయి.

1. మనిషి హేతుబద్దంగా ఆలోచించే స్తోమతగలవాడు.
2. మనిషి నీతియుక్తంగా ఆలోచించగలడు మరియు నీతి ధర్మంతో కూడిన నిర్ణయాలు తీసుకొగలడు.
3. మనిషి రస సౌందర్య జ్ఞాన వివేకములుగలవాడు, అందాన్ని ఆస్వాధించగలడు, అభినందించగలడు.
4. మత పరమైన అనుభవాలను పొందడం, ఆలోచించడానికి సామర్థ్యంగలవాడు. "దేవునియందు విశ్వాసముంచడానికి, దేవుని ఆరాధించడంలో ఆత్మీయ అనుభూతి పొందడానికి ఆనందాన్ని ఆస్వాదించగల సామర్థ్యం గలవాడు" మరి యిదంతా జంతువులకు సాధ్యమా?[6]

ఎవరైతే బైబిల్‌ను అంగీకరిస్తారో వారు మనిషి సృష్టించబడిన వాడని నమ్ముతారు. దేవుని ద్వారా సృష్టించబడిన మనం కీర్తనా కారుడైన దావీదు వలె యిలా చెబుతాం, "నన్ను కలుగజేసిన విధము చూడగా భయమును ఆశ్చర్యమును నాకు పుట్టుచున్నవి" (కీర్తనలు 139:14).

**ఆయన స్వరూపంలో**

దేవుడిలా అన్నాడు, "మన స్వరూపమందు మన పోలికె చొప్పున నరులను చేయుదము; వారు సముద్రపు చేపలను ఆకాశ పక్షులను పశువులను సమస్త భూమిని భూమి మీద ప్రాకు ప్రతి జంతువును ఏలుదురుగాకనియు పలికెను; ..." (ఆదికాండము 1:26, 27ఎ). దేవుని రూపంలో మానవులు సృష్టించబడినారు అనగా దాని ఆంతర్యమేమిటి? అంటే మనిషి స్వరూపంలో దేవుడు చేయబడ్డాడని గాని లేదా మనిషిలాగే హద్దులు, సామర్థ్యాలు, మనిషిలాగే బలిహీనతలు దౌర్బల్యత దేవుడు కలిగియున్నాడని కాదు. మన నిర్మాణకుడు మనలాగా వుంటాడని మనం ఆలోచించకూడదు, దానికి గాను మనం ఆయన వలెవుంటాము. ప్రజలు (1) హేతుబద్ధంగా ఆలోచించే వారు; (2) ప్రతిదాన్ని అనుభవ పూర్వకంగ గ్రహించగలరు; (3) స్వంతగా నిర్ణయాలు తీసుకునే సామర్థ్యమున్నవారు, తమ యిష్టాయిష్టాలను నెరవేర్చుకోగలవారు; (4) ఆత్మీయ జీవులు కూడ. మానవ కోటి దేవుని సారూప్యంలో చేయబడినవారు అనునది యింకా అనేక సత్యాలను వెలుగులోనికి తెస్తుంది:

*మానవుడు దేవుని సారూప్యంలో చేయబడినవాడు, కాబట్టి అతనికి మహోత్తరమైన ప్రారంభం వున్నది.* ప్రతి ఒక్క మానవునిలో ఒక అణువంత దైవత్వం దాగి యున్నది సుమా! జీవపరిణామ సిద్దాంతం ఏమని చెబుతుందంటే, మనిషి ఒక పురాతన సముద్ర అగాధంలో ఒక చిన్న అణువులాంటివాడు, మనిషి ఒక ప్రత్యేకమైన దేవుని సృష్టి అంటూ క్రైస్తవులు నమ్ముతారు.

*మానవుడు దేవుని సారూప్యంలో చేయబడినాడు, కాబట్టి జంతువుల కంటె వేరుగా వున్నాడు.* మానవులు గుంపులు గుంపులుగా వున్నా జంతువుల కంటె విభిన్నంగా యున్నారు. అంటే, మనిషికి గొప్ప మేదా సంపతివున్నా లేదా నీతి నియమాలతో నడచినంత మాత్రనా మనిషేమి గొప్పవాడు కాదు. కొద్దిగొప్ప జంతువుల్లో కనబడే దేహం మనిషిలో కనబడినా బైబిలు ప్రకారం అతడు వేరైనవ్యక్తి. బైబిల్ పరమైన విశ్వాసులు మనిషిని జంతువుతో సమానంచేసి

విలువకట్టనే కట్టరు.

ఈ రోజుల్లో బాగా ప్రచారంలోవున్న దృక్పథమేమంటే, మనిషి జంతువులో నుండి ఉద్భవించాడని, అతనికి జీవము లేదు చనిపోయి తర్వాత అంతటితో అంతరించిపోతాడు అని. ఈ వేదాంతంలో ఆలోచిస్తే యిక మనుషులంతా జంతువులన్నట్లు బలమైనవాళ్లు బలహీనుల పైబడి చంపుకోడమే అన్నట్లు (జంతువులా విచ్చలవిడిగా లైంగిక సంబంధాలు) నీతి నియమాలు లేని పెండ్లిళ్ళు చేసుకోవడం, అనవసరమైన పసిపిల్లల జీవితాల్ని బలిచేయడం, ముసరి ముతకోళ్లను, రోగులను హతంచేయడం ఎందుకంటే వారు దేనికి పనికి రాని వాళ్లుగదా అందుకని. జంతువులు మానవులతో సమానమన్నట్లు కొన్ని సార్లు మనిషికంటే ప్రపంచంలో ఉన్నవాటి మీద కేంద్రీకరించడం (ఆస్తి, ఆంతస్తులను కూర్చుకోడం). జరుగుతున్న పొరపాటంతా చూస్తే ఎంత విడ్డురంగా వుందంటే, మనిషి జంతువుకంటే హీనాతి హీనమైనవాడని చేరాజువేయడమనే పొరపాటు.

*మనిషి దేవుని సారూప్యంలో చేయబడినాడు, కాబట్టి సృష్టి యంతటిమీద అధికారం గలవాడైయున్నాడు.* దేవుని ఉద్దేశమేమనగా, మన స్వరూపమందు మన పోలిక చొప్పున నరులను చేయుదము వారు “సముద్రపు చేపలను ఆకాశ పక్షులను పశువులను సమస్త భూమిని భూమి మీద ప్రాకు ప్రతి జంతువును ఏలుదురుగాకనియు పలికెను” (ఆదికాండము 1:26; కీర్తన 8 చూడుము).

### రెండు స్వభావాలు

మానవులు ఆత్మీయత, భౌతిక స్వభావముగలవారు “దేవుడు ఆత్మయైయున్నాడు” (యోహాను 4:24ఎ); అదేవిధంగా మనిషి కూడా ఆత్మీయ వ్యక్తియై యున్నాడు. అందువల్ల కేవలం శారీరిక ఆహారంద్వారా మాత్రమే అతడు జీవించలేడు, యేసు యిలా చెప్పినాడు, “మనుష్యుడు రొట్టెవలన మాత్రము కాదు గాని దేవుని నోటనుండి వచ్చు ప్రతిమాటవలనను జీవించును” (మత్తయి 4:4).

మనిషికి శరీరము, ఆత్మ[7] రెండువున్నవని బైబిలు చెప్తున్నది. “మన్నయినది వెనుకటివలెనే మరల భూమికి చేరును, ఆత్మ దాని దయచేసిన దేవుని యొద్దకు మరల పోవును” ప్రసంగి 12:7 యేసు ప్రభువు తన శిష్యులతో యిలా చెప్పాడు, “మరియు ఆత్మను చంపనేరక దేహమునే చంపువారికి భయపడకుడి గాని, ఆత్మను దేహమును కూడ నరకములో నశింపజేయగలవానికి మిక్కిలి భయపడుడి” (మత్తయి 10:28); పౌలు యిలా రాస్తున్నాడు, “కావున మేము అధైర్యపడము మా బాహ్య పురుషుడు కృశించుచున్నను, ఆంతర్యపురుషుడు దినదినము నూతన పరచబడుచున్నాడు” (2 కొరింథీయులకు 4:16; 5:1 చూడుము).[8]

ఇంకా యితర విషయాల గురించి చూస్తే మానవుడు అంతరపురుషుడైనందున, మానవులు మరణించిన తరువాత కూడ జీవిస్తారు. రూపాంతరం కొండమీద మోషే, ఏలియాలు క్రీస్తుతో మాట్లాడినారు (మత్తయి 17). అన్నిటి కంటె, రూపాంతరంలో మోషే, ఏలియాలు బ్రతికేయున్నారంటూ గ్రహించుచున్నాం. వారు 700 సం॥నుండి 1,400 వరకు బ్రతికియున్నారు. లూకా 16 అధ్యాయంలో ధనికుడు, లాజరు యింకా బ్రతికియున్నారని గ్రహిస్తున్నాం. అంతే కాదు అబ్రాహాము కూడ అప్పటికి బ్రదికియున్నాడని అర్థమవుతుంది ప్రకటన 6:9, 10లో, భూమికి తీర్పు తీర్చవలసిందిగా దేవునికి ఎలుగెత్తి ప్రార్థించుచున్న

హతాసాక్షుల గురించి కూడ మనం చదువుచున్నాము.

మనిషికి రెండు స్వభావాలున్నాయన్న విషయం ఎంతో ఆదరణ కరముగాయున్నది. మరణం అంతటితో అంతంకాదు అన్న సంగతిని ప్రజలు సమ్మదానికెంతో యిష్టపడుచున్నారు. నిత్య జీవితం యొక్క నిరీక్షణ వారి కెంతో మేలుకరంగా భావిస్తున్నారు ఎలాగైనా మరణం తర్వాత కూడ ఉనికి కలిగి యుంటాడన్నా అనుభవజ్ఞానము దేవుడు లేని ప్రజలకు ఆదరణ కరంగా వుండదు సుమా? మరణానంతరం మనిషి నరకయాతన పడతాడు అన్న సంగతి బైబిలు చెబుతుంది (లూకా 16)! ఎవరైనా సరే స్త్రీగాని, పురుషుడు గాని ఈ జీవితం నంతరం కూడ జీవిస్తారు ఎందు చేతనంటె వారికి ఆత్మ ఉన్నది కాబట్టి.

## అత్యధిక విలువైన వాడు మనిషి

మనిషిని దేవుడు చేసినపిదప "అది ఎంతో మంచిది" అని దేవుడు చూచాడు (ఆదికాండము 1:27-31). దావీదు యిలా అంటున్నాడు, "దేవునికంటె వానిని కొంచెము తక్కువవానిగా చేసియున్నావు. "మహిమా ప్రభావములతో" వానికి కిరీటము ధరింపజేసియున్నావు అని కీర్తన కారుడు అంటున్నాడు మరియు "నీ చేతిపనులమీద వానికి అధికారమిచ్చియున్నావు గొఱ్ఱెలనన్నిటిని, ఎడ్లనన్నిటిని అడవి మృగములను ఆకాశపక్షులను సముద్ర మత్స్యములను సముద్రమార్గములలో సంచరించువాటినన్నిటిని వాని పాదములక్రింద నీవు ఉంచి యున్నవు" (కీర్తనలు 8:5-8).

మనిషి యొక్క శ్రేష్ఠత గురించి మత్తయి 6:26లో చెప్పబడింది, "మనుష్యులు ఆకాశపక్షులకంటే బహు శ్రేష్ఠులు" "ఒక మనుష్యుడు లోకమంతయు సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టుకొంటే అతనికేమి ప్రయోజనము?" మత్తయి 16:26 ఒక వ్యక్తి ప్రపంచం అంతటికంటే శ్రేష్ఠమైనవాడు ఎందుకు? ఎందుకంటే అతని ఆత్మను యేసు క్రీస్తు పరిశుద్ధ రక్తము ద్వారా కొన్నాడు!

> పితృపారంపర్యమైన మీ వ్యర్థప్రవర్తనను విడిచిపెట్టునట్లుగా వెండి బంగారములవంటి క్షయ వస్తువులచేత మీరు విమోచింపబడలేదు గాని అమూల్యమైన రక్తముచేత అనగా నిర్దోషమును నిష్కళంకమునగు గొఱ్ఱెపిల్లవంటి క్రీస్తు రక్తముచేత, విమోచింపబడితిరని మీరెరుగుదురు గాదా (1 పేతురు 1:18, 19).

మనకొరకు దేవుడు మనకంటే ఎంతో విలువైన మూల్యాన్ని చెల్లించగలడా? అలా కాకపోతే, ఈ వాక్యభాగం మనం ఎంతో విలువైనవారమని రుజువు చేస్తుంది, క్రీస్తు మరణంకంటే అమూల్యమైనవారం.

దీన్ని బట్టి చూస్తే గతంలో మనిషికి కట్ట బడిన విలువ 98 సెంట్స్ ఖరీదు చేయబడిన, రసాయన భాగాలు మనిషిలో వున్నాయనే అభిప్రాయం కొట్టిపారేయవలసి వస్తుంది. దేహం 85 మిలియన్ డాలర్ల విలువగల శక్తిని ఉత్పత్తి చేయగలదు[9] అని అంటుంది. వాస్తవానికి యింకా అంతకంటే మరెక్కువ విలువైన వాడు మానవుడని గ్రహించాలి సుమా!

కీర్తనలు 8వ, అధ్యాయం మరలా గమనించగల్గినట్లయితే మనిషి "దేవ దూతల కంటే కొంచెము తక్కువవానిగా" చేయబడినాడని యున్నది (వచనం 5ఎ). అంటే దాని భావమేమనగా, ఇలా మనిషి విలువను నిలువెత్తున ప్రసంశించినప్పటికి వాడు దేవుని ముందు

ఒక అనామకుడే సుమా! మనిషి తరుచుగా తానొక అసమర్థుడని, విలువలేని వాడని తనకు తాను ఋజువు పరచుకోవడం మనం చూస్తాం!

మనిషికి వచ్చిన సమస్య ఏమంటే, దేవుణ్ణి సింహాసనం నుండి దింపివేసి తాను కూర్చోవాలని. ఏదేను వనంలో హవ్వచేసిన పాపమేమంటే, తాను దేవుని జ్ఞానాన్ని వివేచనను సంపాదించాలన్నదే (ఆదికాండము 3:5). పౌలు దీన్ని గురించి రోమా 1వ అధ్యాయంలో మాట్లాడుచున్నాడు, "అట్టివారు దేవుని సత్యమును అసత్యమునకు మార్చి, సృష్టికర్తకు ప్రతిగా సృష్టమును పూజించి సేవించిరి" (రోమీయులకు 1:25).

## మానవుని జీవిత పరమార్థం దేవుని సేవించడమే

"నేనిక్కడెందుకున్నాను?" అనేది సహజమైన, ప్రముఖ్యమైన ప్రశ్న. మనం యిక్కడున్నది విధేయత చూపించడానికి, ఆయనను ఆరాధించడానికి, దేవున్ని మహిమపర్చడానికి (యెషయా 43:7; 1 కొరింథీయులకు 10:31 చూడుము). దేవుడు మనిషిని చేసిందెందుకు? ఆయనకు మహిమ చేకూర్చడానికే సుమా! ప్రసంగి 12:13 ఈ విషయాన్ని యింకా గంభీరంగా చెప్పాలంటే: "ఇదంతయు వినిన తరువాత తేలిన ఫలితార్థమిదే; దేవునియందు భయభక్తులు కలిగియుండి ఆయన కట్టడల ననుసరించి నడుచుచుండవలెను, మానవకోటికి ఇదియే విధి" (RSV).

దేవుడు లేకుండ జీవించడం అంటే – ఒక సిద్ధాంతపరంగా లేక నాస్తికుడగా – మనలను నిర్మించినవానిని, మరియు ఏ ఉద్దేశంతో నిర్మించియున్నాడో ఆ ఉద్దేశాన్ని కాలదన్ని ఆయనను అగౌరవపరచడం. ఇదేలావుటుందంటే, కారు టైరును ఒక పెన్సిల్‌తో బిగించినట్టుంది ఇక యిదెలా వుంటుందంటె పెన్సిల్ మనతో సంభాషించుచున్నట్టుటుంది "నేను వ్రాసి వ్రాసి అలసిపోయాను యిక టైర్లు బిగించడం చేయాలనుకొనుచున్నాను" అన్నట్లుటుంది.

ఆదాము హవ్వలు ఏర్పరచిన వుద్దేశాన్ని నేరవేర్చుకోలేక పాయారు. అందువల్ల ఏదేను వనం నుండి వెళ్ళగొట్టబడినారు. ఆ సమయం నుండి వారు విఫలులైపోయారు. మానవకోటి చరిత్ర అంతా చూస్తే అదంతా పాపభూయిష్టమైన హీన చరిత్రయే ఇక ఆ కథ మనదాకాసాగింది. "అందరు పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు" (రోమీయులకు 3:23). ఆదాము హవ్వలు ఏదేను వనంలో ఎంతో హాయిగా జీవిస్తున్నారు. వారు పాపం లేకుండా పుట్టినవారు, వారు పెరుగుతూ దేవునికి జవాబుదారిగా బ్రదికినారు రాను రాను ఒక క్షణాన వారు శోధనకు గురై పాపం చేయడానికి తమను తాము పాపానికి అప్పగించుకున్నారు. దానికి కారణంగా వారు వనమునుండి వెళ్లగొట్టబడినారు. కేవలం పాపంవలన దేవుని నుండి వేరై ఆయన ఉగ్రతకు గురైనారు. వారంతా నశించిపోయారు వారందరికి రక్షణ కావలసియున్నది (రోమీయులకు 6:23; ఎఫెసీయులకు 2:12). ఆ విధంగా ఏవ్యక్తి అయినా పడిపోయిన తన స్థితిని గురించి ఒప్పుకోన్నట్లయితే వాడు మానవుని పరిస్థితియొక్క వాస్తవమేమిటో గ్రహించ లేదని చెప్పాలి సుమా!

## మనిషి అనే వాని అంతిమ స్థితి పరలోకమా నరకమా!

జంతువుకి మనిషికివున్న తేడా యిదే: మనిషి తన గమ్యాన్ని గురించిన నిర్ణయం తీసుకునే హక్కు గలవాడై యున్నాడు. తమపట్ల ఉన్న దేవుని ఉద్దేశం నెరవేర్చుకోవాలా లేదా అనే

నిర్ణయం తీసుకోగల సమర్థులు. దేవుడు ముందుగా చేసిన నిర్ణయం ద్వారా మనిషియొక్క అంతిమ స్థితి ఆధారపడియుండదు మరియు మనిషి జీవితంలో సఖలించే పరిస్థితులు దాన్ని నిర్ణయించ లేదు. మనిషి జన్యువుల, అనుభవాల కలయిక మాత్రమే కాదు. మనిషి "సృష్టికంటే" "పోషణకంటే" అధికుడు. అతడు సృష్టికర్తను సేవించడానికి నిర్ణయించుకొంటున్నాడా లేక సృష్టిని సేవించడానికి యిష్టపడుచున్నాడా అనేదాన్ని బట్టి అతని యిక్కడ జీవితం మరియు తరువాత గమ్యం నిర్ణయించబడుతుంది.

**ముగింపు**

మూడు ప్రశ్నలు మనిషిని కష్టపెట్టుతున్నాయి, బైబిలు ఈ మూడు ప్రశ్నలుకు జవాబు నందిస్తుంది: (1) నేను ఎక్కడ నుండి వచ్చాను? నీవు దేవుని సారూప్యంలో ఆయన పోలికగా చేయబడినావు. (2) నేను యిక్కడెందుకున్నాను? ఈ భూమిమీద దేవుని సేవించడమే, ఆయనను మహిమ పర్చడమే, మరియు ఆయన చిత్తాన్ని నేరవేర్చడమే మనిషియొక్క పరమార్థం. (3) నేను ఎక్కడికి వెళ్ళుచున్నాను? నీ నిత్య గమ్యము పరలోకం లేక నరకం.

ఈ వాస్తవాల వేలుగులో నీవేమి చేయాలి? నీవు రక్షణార్థమై క్రీస్తు వైపుకు తిరగాలి, నిన్నెందుకు ఆయన సృష్టించాడో అ ఉద్దేశాన్ని నెరవేర నివ్వాలి. ఆయన నిత్యత్వంలో పరలోకంలోని జీవితాన్ని గడపవలసియున్నది ఆ స్థలం కొరకే ఆయన నిన్ను సృష్టించినాడు సుమా!

---

సూచనలు

[1]"మనిషిని" మానవ కోటికి బదులుగా వాడబడింది లేదా మానవాళి అని విశాల అర్థంతోవాడబడింది – యిందులో పురుషులు, మరియు స్త్రీలు యిద్దరూ వున్నారు (ఆదికాండము 1:27 చూడు). [2]I. Opie and P. Opie, *The Oxford Dictionary of Nursery Rhymes,* 2d ed. (Oxford: Oxford University Press, 1997), 100-1. [3]This information was adapted from "Basic Chemistry," *Reader's Digest* 85 (November 1964): 74. [4]J. C. Simons and W. N. Kama, "A Review of the Effects of Weightlessness on Selected Human Motions and Sensations," AMRL memorandum P-36, Wright-Patterson Air Force Base, Ohio (May 1963): 6. [5]Desmond Morris, *The Naked Ape* (New York: McGraw-Hill, 1967). [6]Bernard Ramm, *The Christian View of Science and Scripture* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1954), 195-96. [7]1 థెస్సలొనీకయులకు 5:23 యిలా వివరించబడింది, "ఆత్మయు, జీవము మరియు శరీరమును" అని. ఒక మానవుడు ఈ విధంగా వర్ణించబడినప్పుడు, "జీవము" అనేది మనిషి యొక్క నిత్వత్వం గురించి చెప్పబడింది (అది సహజంగా "ఆత్మ" అని కూడా అనవచ్చు); అతడు జీవించినంత వేలా, అతడు కొంతవరకు జంతువులతో కూడ పంచుకుంటాడు. ఇక శరీరం అనేది అతని దేహము. [8]రోమీయులకు 12:1, అనేది "అంతరంగపురుషుని" శరీరమునకు విభేదం చూపుతుంది. సజీవయుగముగా వారి వారి దేహములు సమర్పించుకోవాలని రోమా క్రైస్తవులు హెచ్చరించబడ్డారు. ఈ విధంగా వారు ఆత్మీయ జీవులు. వారు వారి వారి శరీరాలకు విభిన్నంగా దూరంగా యున్నారు. [9]Earl Nightingale, "How Much Are You Worth?" *AdvantEdge Newsletter* (http://www.nightingale.com/Newsletters/429.aspx?promo=INLACx429v2; Internet; accessed 9 December 2010).